# వనదేవత చెంత... బంధాల వేడుక






● ఉత్సాహంగా బేడ జంగాల ఆత్మీయ సమ్మేళనం ● 40 కుటుంబాల భాగస్వామ్యం...భక్తిశ్రద్ధలతో మొక్కులు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),జూలై26:** ఆషాఢ మాస ఆనవాయితీని పురస్కరించుకుని బేడ (బుడగ) జంగాల సకుటుంబల ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజన మహోత్సవం పండుగ వాతావరణంలో సాగింది. తొర్రూర్ పట్టణంలోని కంఠయపాలెం రోడ్డులోగల ప్రాంగణం ఆదివారం బంధుమిత్రుల రాకతో సందడిగా మారింది. 40 కుటుంబాలకు చెందిన సభ్యులంతా ఒక్కచోటికి చేరి, ప్రకృతి ఒడిలో రోజంతా ఆహ్లాదకరంగా గడిపారు. ఈ కార్యక్రమానికి నర్కుటి అబ్బస్వామి,సీనియర్ జర్నలిస్ట్ పస్తం సాంబ,నర్కుటి జంప,భూతం నరసింహ,తూర్పాటి శివ గోపాల్ సంయుక్తంగా అధ్యక్షత వహించారు. **మూడో ఏటా...భక్తిశ్రద్ధలతో మొక్కులు:**వేడుకల్లో భాగంగా వనదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ బృందం వరుసగా మూడో ఏడాది కూడా వనదేవతను దర్శించుకోవడం విశేషం. సమాజ శ్రేయస్సు, కుటుంబాల క్షేమాన్ని ఆకాంక్షిస్తూ ఆనవాయితీ ప్రకారం మూడు గొర్రెపోతులతో భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. వనదేవత దివ్య ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించాం. **-పస్తం సాంబ (సీనియర్ జర్నలిస్ట్), నర్కుటి అబ్బస్వామి ఆటపాటల కోలాహలం:** సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన బంధుమిత్రుల ఆత్మీయ సంగమంతో ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. రోజంతా నిర్వహించిన ఆటపాటలు, సరదా ముచ్చట్లు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బేడ (బుడగ) జంగం సంఘం నాయకులు నేషనల్ బేడ బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పస్తం సైదులు, నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య,కుల పెద్దమనిషి సిరిపాటి లక్ష్మణ్,తూర్పాటి పున్న వెంకన్న,మోటం రామారావు,నర్కుటి కృష్ణ,కిన్నెర వెంకటేష్, నిడిగొండ సుబ్రహ్మణ్యం,నర్కుటి మద్దయ్య, కొండపల్లి నాగమల్లు, బద్రి, నర్కుటి పెద్ద వెంకన్న, నర్కుటి చిన్న వెంకన్న,నర్కుటి మంగయ్య, కిన్నెర సమ్మయ్య,మోటంజీవ సమ్మయ్య,పత్తి వెంకన్న,పస్తం నాగరాజు,పస్తం గజా, తూర్పాటి శ్రీను,పత్తి, బుచ్చిబాబు,సాయి,కొండపల్లి నరసింహ,శారద, మహేష్, టేకి జంప,పేర్ల జంప తొర్రూరు బేడ బుడగ జంగాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆగస్టు 8, 9 తేదీల్లో గ్రాండ్ రికార్డ్స్,అవార్డుల ప్రదానోత్సవం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై26:** ప్రసన్న అరూహి ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆగస్టు 8,9 తేదీల్లో హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని శ్రీముక్ కాంప్లెక్స్, అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో గ్రాండ్ రికార్డ్స్,అవార్డుల ప్రదానోత్సవం -2026 నిర్వహించనున్నట్లు సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆలూరి విల్సన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలో భాగంగా 34 మంది నేపథ్య గాయకులు 34 గంటల పాటు 351 పాటలు పాడే ప్రత్యేక సినీ గాన విభావరితో పాటు, లియోనార్డ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ మైల్ స్టోన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. దీనితో పాటు సమాజంలోని వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి నంది అవార్డు, సింహ అవార్డులతో పాటు ఉత్తమ సామాజిక సేవ, ఉపాధ్యాయ, కళాకార పురస్కారాలను అందజేస్తామన్నారు. కళాకారులు, ఎన్జీవోలు, వైద్యులు, ఉపాధ్యాయులు,వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు తదితర రంగానికి చెందిన ప్రముఖులు ఈ అవార్డుల కోసం ఆగస్టు 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలు, రిజిస్ట్రేషన్ల కొరకు 9396610766 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

# చౌటుప్పల్ మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా బుడ్డ సురేష్ ఏకగ్రీవ ఎన్నిక



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 26:** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్ ఎన్నిక ఆదివారం పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ ఎన్నికలో పాల్గొన్న బీజేపీ కౌన్సిలర్లు 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్‌ను ఫ్లోర్ లీడర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఫ్లోర్ లీడర్ బుడ్డ సురేష్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను మున్సిపల్ కౌన్సిల్‌లో సమర్థవంతంగా ప్రస్తావిస్తూ, ప్రజా ప్రయోజనాల కోసం నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, కౌన్సిలర్ల సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి హాజరై నూతన ఫ్లోర్ లీడర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దూడల బిక్షం గౌడ్, రమణగొని శంకర్, ఆలే శ్రీలత చిరంజీవి, పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ఉడుగు వెంకటేశం గౌడ్, ఉబ్బు బుచ్చయ్య, కాసుల వెంకటేశం, కడవేరు పాండు, గుండెబోయిన వేణు, పర్నె అంజిరెడ్డి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# జర్నలిస్ట్ కాలనీ రహదారికి కొత్త జీవం.. ట్రాఫిక్ నిర్వహణకు పకడ్బందీ ప్రణాళిక!

● కొత్త రోడ్డు నిర్మాణంతో తాత్కాలిక ట్రాఫిక్ ఆంక్షలు ● మియాపూర్ ట్రాఫిక్ సీఐ బి. నరసింహ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జులై 26:** నిజాంపేట్, నిజాంపేట్ ప్రధాన రహదారి నుంచి జర్నలిస్ట్ కాలనీకి వెళ్లే దెబ్బతిన్న రహదారికి త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనున్న నేపథ్యంలో ట్రాఫిక్ నిర్వహణపై మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు విస్తృత స్థాయిలో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఈ రహదారిపై ప్రతిరోజూ వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో, రోడ్డు నిర్మాణ పనుల సమయంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా మియాపూర్ ట్రాఫిక్ సీఐ బి. నరసింహ రెడ్డి, ఆర్ఐ రమేష్ నాయక్, ఎస్ఐ సత్యానందంతో పాటు పోలీసు సిబ్బంది రహదారిని క్షుణ్ణంగా పరిశీలించి ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు, భద్రతా చర్యలు, వాహనాల రాకపోకల పరిస్థితులపై సమగ్రంగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా మియాపూర్ ట్రాఫిక్ సీఐ బి. నరసింహ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్ట్ కాలనీ రహదారిపై అత్యాధునిక ప్రమాణాలతో కొత్త రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అయితే నిర్మాణ పనులు జరిగే సమయంలో కొంతకాలం పాటు తాత్కాలిక ట్రాఫిక్ ఆంక్షలు తప్పవని చెప్పారు. పనులు సజావుగా సాగేందుకు అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లిస్తామని, ఎక్కడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని ఆయన వివరించారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల సూచనలు, హెచ్చరిక బోర్డులు, డైవర్షన్ మార్గాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రజలు కొద్దిరోజులు సహనంతో సహకరిస్తే, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మెరుగైన రహదారి అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు ప్రమాదాల సంఖ్య కూడా తగ్గుతుందని, జర్నలిస్ట్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని సీఐ బి. నరసింహ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సహకారంతో పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి అందరికీ నాణ్యమైన రహదారిని అందించేందుకు ట్రాఫిక్ శాఖ అన్ని విధాలుగా సమన్వయం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# స్థానిక యువతకు ఉద్యోగాలే లక్ష్యం... “చలో దివిస్ “ ఉద్యమానికి శ్రీకారం




**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 26:** చౌటుప్పల్ మండల, పట్టణ ప్రజలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే డిమాండ్‌తో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఢిల్లీలో జరిగిన తరహాలోనే స్థానిక హక్కుల సాధన కోసం “చలో దివిస్ “ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఉద్యమకారులు ప్రకటించారు. ప్రాంతంలో పరిశ్రమలు నెలకొన్నప్పటికీ స్థానిక యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పరిశ్రమల్లో పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్థానికుల హక్కులను కాపాడేందుకు ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఉద్యోగాల పేరుతో అమాయక యువతను మోసం చేస్తూ డబ్బులు వసూలు చేసే ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. “దివిస్‌లో ఉద్యోగాల పేరుతో కమిషన్లు ఆశించే ఏజెంట్లు జాగ్రత్తడ స్థానిక హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమాన్ని ఎవరూ అడ్డుకోలేరు“ అని ఉద్యమ నిర్వాహకులు స్పష్టం చేశారు. స్థానిక యువతకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని పేర్కొంటూ, మండల ప్రజలు, యువత, ప్రజాసంఘాలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో “చలో దివిస్ “ ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఉద్యమానికి తెలంగాణ ఉద్యమ కారుడు తాడూరి పరమేష్ కార్యాచరణ రచిస్తున్నామని తెలియజేసారు.

# గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే మాధవ రెడ్డిని కలిసిన బంజరుపల్లి సర్పంచ్, నెక్కొండ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు భూక్య రమేష్ రాథోడ్




● నెక్కొండ మండల వివిధ గ్రామాల సర్పంచులు

**తొలి అక్షరం/నెక్కొండ జూలై 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి వివిధ గ్రామాల సర్పంచులు నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే జయంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు, గ్రామం అభివృద్ధి చెందితే రాష్ట్రం మరియు దేశం అభివృద్ధి చెందినట్టే,గ్రామంలోని నూతన ఆర్ అండ్ బి రోడ్డు పనులు మరియు విస్తరణ గురించి సిసి డ్రైనేజీ గురించి విద్యుత్ సమస్యల గురించి మరియు పలు సమస్యలపై నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామం అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది. ఈ చర్చ భాగంగా మాధవ రెడ్డి గ్రామాల అభివృద్ధి చేయడంలో ముందు వరుసలో మీకు తోడుంటానని హామీ ఇవ్వడం జరిగింది. బంజరుపల్లి సర్పంచ్,నెక్కొండ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు భూక్య రమేష్ రాథోడ్, నెక్కొండ మండలం వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్ చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడిగా మాదిగలకు అవకాశం ఇవ్వాలి: ఎమ్మార్పీఎస్



**తొలి అక్షరం/చౌటుప్పల్ జులై 26:** బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండల కమిటీ అధ్యక్షుడిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ఏర్పడ్డప్పటినుండి చౌటుప్పల్ మండలంలో ఒక్కసారిగా కూడా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు మండల అధ్యక్ష పదవి ఇవ్వకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. ఆ పార్టీలో అధ్యక్ష పదవి చేపట్టే అన్ని అర్హతలు ఉన్న వ్యక్తులు మండల స్థాయిలో చాలామంది ఉన్నా కానీ వాళ్ళని కేవలం ఓట్లు వేయించే కార్యకర్తలుగా మాత్రమే పార్టీ వాడుకుంటుందని ఆయన అన్నారు. మండలంలో మాదిగ సామాజిక వర్గం ఓట్ల అధిక సంఖ్యలో ఉన్న విషయం బిఆర్ఎస్ పార్టీ ఆలోచించాలని అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు కూడా మండల పార్టీలో మాదిగలకు సముచిత న్యాయం కల్పించలేదని ఆయన అన్నారు . మాదిగలను ఓటర్లుగా మాత్రమే చూస్తూ వాళ్లకు కనీసం ముఖ్య పదవులను ఇవ్వడానికి ఆ పార్టీ నాయకత్వం ఇష్టపడటం లేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి ఖచ్చితంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికే మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

